

RNI NO. TELTEL201876342

# లోకంతీరు

సామాజిక, రాజకీయ దిన పత్రిక

స్పెషల్ సంచిక

నిజామాబాద్, కామారెడ్డి , నిర్మల్, అదిలాబాద్, వరంగల్ | ఆదివారం | 25-08-2024





# ఘణంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**నిజామాబాద్, ఆగస్టు 24 ( లోకంతీరు ) :**

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా నిజామాబాద్ లోని విద్యా సంస్థలలో ఈ యొక్క వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ వేడుకలలో భాగంగా నిజామాబాదులోని అక్షరధామ్ స్కూల్ నందు ప్రిన్సిపాల్ మూర్తి ఆధ్వర్యంలో స్కూల్ యొక్క ఉపాధ్యాయుల సమక్షంలో ఈ వేడుకలను చాలా ఘనంగా జరుపుకున్నారు. విద్యా సంస్థల యందు పిల్లలు శ్రీకృష్ణుడు, రాధా మరియు సత్యభామ వేషధారణలో అందర్నీ ఆకట్టుకున్నారు. అదేవిధంగా చంద్రశేఖర్ కాలనీ నందుగల విశ్వప్రియ విద్యానికేతన్ విద్యా సంస్థ యందు కూడా అక్కడి పిల్లలు రాధా మహధవుల వేషధారణలో అలరించడం విశేషం. అదేవిధంగా నిజామాబాదులోని పలు విద్యాసంస్థల్లో భాగంగా నాందేవాడలో గల బ్రిలియంట్ హై స్కూల్, సుభాష్ నగర్ లో గల కాకతీయ విద్యా సంస్థలు పిల్లలు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ వేడుకలలో భాగంగా పిల్లలు రాధా మాధవుల వేషధారణలో నృత్యాలతో అలరించడం జరిగింది.












## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**ఎల్లారెడ్డి , ఆగస్టు24 ( లోకంతీరు ) :** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో కృష్ణవేణి పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు కృష్ణుడి వేషధారణలో అలంకరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన ఉట్టిని చిన్నారులు, విద్యార్థులు పగలగొట్టి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల కరస్పాండెంట్ లు అనిల్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.




## వాగ్దేవి విద్యాలయంలో కృష్ణాష్టమి వేడుకలు

**కామారెడ్డి ప్రతినిధి , ఆగస్టు 24 ( లోకంతీరు ) :** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వాగ్దేవి విద్యాలయంలో ప్రతి సంవత్సరం యధావిధిగా ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తారు. చిన్నారులకు కృష్ణుని వేషధారణతో అలంకరించి కనువిందుల తో ఉట్టి, ఆటపాటలతో డాన్సులు, మ్యూజిక్ సిస్టం ఎంటర్టైన్మెంట్ లాంటి కార్యక్రమాలను పాఠశాల యాజమాన్యం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, వారి సిబ్బంది పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

